Official Spokesperson's response to queries on the recent media report quoting a Chinese Foreign Ministry statement regarding China’s position on the LAC

September 29, 2020

ఎల్ఏసీపై చైనా వైఖరి గురించి ఆ చైనా విదేశాంగ శాఖ చేసిన ప్రకటన ఇటీవల మీడియా వార్తల్లో ప్రస్తావించడం జరిగింది. ఈ అంశంపై తలెత్తిన సందేహాలపై అధికార ప్రతినిధి స్పందన

సెప్టెంబర్ 29, 2020

లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) పై చైనా వైఖరి గురించి చైనా విదేశాంగ శాఖ చేసిన ప్రకటన ఇటీవల మీడియా వార్తల్లో ప్రస్తావించడం జరిగింది. ఈ అంశంపై తలెత్తిన సందేహాల మీద స్పందించిన అధికార ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ ఈ విధంగా తెలిపారు:

భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ)పై చైనా వైఖరి గురించి చైనా విదేశాంగ శాఖ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ సెప్టెంబర్ 29న హిందుస్థాన్ టైమ్స్‌లో ప్రచురితమైన వార్త మా దృష్టికి వచ్చింది.

ఏకపక్షంగా నిర్వచించిన సదరు 1959 లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ)ను భారత్ ఎన్నడూ అంగీకరించలేదు. ఈ విషయంలో భారత్ ఒకే మాటపై ఉంది. ఇది చైనా సహా అందరికీ తెలిసినదే.

అంతేకాకుండా, ఎల్ఏసీ వెంబడి శాంతి మరియు ప్రశాంతత కొనసాగించేందుకు ఉద్దేశించిన 1993 ఒప్పందం, మిలిటరీ విభాగంలో విశ్వాసం పాదుకొల్పే చర్యల (సీబీఎంలు)పై 1996 ఒప్పందం, సీబీఎంల అమలుపై 2005 ప్రోటోకాల్, భారత్-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి రాజకీయ పరామితులు మరియు మార్గదర్శక సూత్రాలపై 2005 నాటి ఒప్పందంతో పాటు ఇతరత్రా వివిధ ద్వైపాక్షిక ఒప్పందాల్లో భారత్ మరియు చైనా ఇరువర్గాలు ఎల్ఏసీ రేఖపై ఉమ్మడిగా ఒక అవగాహనకు వచ్చే దిశగా స్పష్టత మరియు స్థిరీకరణకు కట్టుబడి ఉండాలని నిర్ణయించుకున్నాయి. వాస్తవానికి 2003 దాకా ఇరు పక్షాలు ఎల్ఏసీపై స్పష్టతనిచ్చేందుకు మరియు స్థిరీకరించేందుకు కలిసి ప్రయత్నించాయి. అయితే, దీన్ని కొనసాగించడంపై చైనా ఆసక్తి చూపకపోవడంతో ఇది మరింత ముందుకు సాగడం కుదరలేదు.

ఈ నేపథ్యంలో ఒకే ఒక్క ఎల్ఏసీ ఉందంటూ చైనా పట్టు పట్టడమనేది ఆయా ఒప్పందాల్లో చైనా రూఢీగా ఇచ్చిన వాగ్దానాలకు పూర్తి భిన్నంగా ఉంది.

మేం గతంలోనే స్పష్టం చేసిన విధంగానే భారత్ ఎల్లప్పుడూ ఎల్ఏసీని గౌరవించింది మరియు దానికి కట్టుబడి ఉంది. గౌరవనీయ రక్షణ మంత్రి ఇటీవల పార్లమెంటులో వెల్లడించిన విధంగా, చైనాయే పశ్చిమ సెక్టార్లోని వివిధ ప్రాంతాల్లో ఎల్ఏసీని అతిక్రమించే చర్యలతో, ఏకపక్షంగా యథాతథ స్థితిని మార్చేందుకు ప్రయత్నాలు చేసింది.

రెండు దేశాల మధ్య కుదుర్చుకున్న ఒప్పందాలకు అనుగుణంగా సరిహద్దు ప్రాంతాల్లో ప్రస్తుత స్థితిని పరిష్కరించుకోవాలంటూ గడిచిన కొద్ది నెలలుగా చైనా పదే పదే చెబుతూ వస్తోంది. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి, చైనా విదేశాంగ మంత్రి మధ్య సెప్టెంబర్ 10న కుదిరిన ఒప్పందం ప్రకారం కూడా ప్రస్తుత ఒప్పందాలన్నింటికీ కట్టుబడి ఉంటామని చైనా పునరుద్ఘాటించింది.

కాబట్టి చైనా అన్ని ఒప్పందాలు, అవగాహనలకు నిజాయితీగా మరియు యదార్థముగా కట్టుబడి ఉండగలదని, ఎల్ఏసీపై అంగీకారయోగ్యం కాని ఏకపక్ష నిర్వచనాలను ప్రచారం చేయకుండా ఉండగలదని మేము ఆశిస్తున్నాము.

న్యూఢిల్లీ
సెప్టెంబర్ 29, 2020

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.